కన్నెళ్ళచెయి

కృష్ణాదికేషుకథ

ఎప్పుడు సమయం ఐదుగంటలు. నెమ్మదిగా రూముకు తాళంవేసి హోటలు క్రింది భాగంలో ఉన్న రెస్టారెంట్ వైపు నడిచాడు ముకుందం.

కాఫీ త్రాగి హోటలు మహాలక్ష్మి నుండి బయటకువస్తున్న అతనీ చుట్టూ రిక్షా బాబులు "వస్తారా!" అంటూ ఒక్కసారిగా చుట్టూ చేరారు.

భక్తులకు పవిత్ర దేవాలయాలు కాశీ, కన్యాకుమారి, తిరుపతి ఎలానో శృంగార పురుషులు, రసిక మహారాజులకు మన స్సుపడ్డపుడు పెద్దాపురం, మానేపల్లి, రాజ మండ్రిలు లాంటివి జ్ఞాపకం వస్తాయి.

అంతప్రాముఖ్యత ఉన్న రాజమండ్రిలో మెరకవీధి వైపు ప్రయాణమయ్యాడు వాళ్ళందర్నీ తప్పించుకుంటూ..

ఒకవ్యక్తి మాత్రం ధైర్యంచేసి ముకుం దం వెంట నడుస్తూ....

"రండి బాబూ! మంచి అమ్మాయి. కాలేజీ అమ్మాయి."

"మంచి కంపెనీ ఇస్తుంది బాబూ! భయంలేదు."

ముకుందం మౌనంగా నడుస్తున్నాడు అతన్ని మౌనాన్ని అంగీకారంగా తీసుకుని చెప్పాసాగాడు.

పోలీసుల భయంలేదు, నో డేంజరు, నో ప్రాబ్లమ్ మీకిష్టమయితేనే ఉండండి. నో ఫోర్స్ సార్!!

ముకుందం నెమ్మదిగా నడుస్తూ బ్రుందా వన్ లాడ్జిమీదుగా కోటగుమ్మం చేరాడు. అతన్ని మాత్రం వారించనూలేదు, ప్రోత్స హించనూలేదు.

ఈ లోకంలో పంచదార మొదలు కిరో సిన్, బియ్యం లాంటి నిత్యావసర వస్తువు లకు కొరత, రేషన్ ఉండవచ్చు. హాస్పిట ల్లో మందులు లేకపోవచ్చు, కాని వ్యభి చారానికి మాత్రం రేషన్‌గాని కొరతగాని లేదు. అదేమి విచిత్రమోగాని ఎంతో పవి త్రంగా కాపాడుకోవలసిన శీలాన్ని ఇలా బజారున అమ్మకంపెట్టడం, ఆమాటకొస్తే ప్రతిపట్టణానికీ ఒక పోలీసు స్టేషన్, ఒక దేవాలయం, ఓ పోస్టాఫీసు ఉండటం ఎంత అనివార్యమో, వ్యభిచారం, జూదం, ఓ బార్ ఉండటం అంత అవసరంగాను అందుబా టులోనూ కనిపిస్తున్నాయి.

"నీ పేరు?" నెమ్మదిగా అడిగాడు ఆ బ్రోకరువైపు చూస్తూ.

"వీరయ్యండి."

"జేబు నుండి ఓ పది రూపాయలు తీసి అతనికిస్తూ నాకు అవసరం అయ్యి నప్పుడు నిన్ను పిలుస్తాను. "ఇక నువ్వు వెళ్ళు" నెమ్మదిగా అన్నాడు.

గుమ్మంలో నిలబడి ఉన్న ఆమె ఇతన్ని చూస్తూనే నవ్వుతూ లోపలికి ఆహ్వానిం చింది.

"మీరు మాధురి అనుకుంటా!" కుర్చీలో కూర్చుంటూ అడిగాడు.

అవునన్నట్టు తల ఊపింది.

"నాపేరు ముకుందం" తనను తాను పరిచయం చేసుకున్నాడు.

"మిమ్మల్ని గుర్తుపట్టాను. మీ ఫ్రెండ్ చెప్పిన గుర్తులు ప్రకారం."

"నిజానికి మీ కోసమే ఎదురు చూస్తు న్నాను."

ఆమెను ఒకసారి పరీక్షగా చూసాడు. ఆమెలో నటనగాని, కల్మషంగాని ఏమా త్రం లేవు. నిండుగా కొత్త పెళ్ళికూతు రిలా సంసారపక్షంగా ఉంది.

గ్లాసులో మంచినీళ్లు ఇస్తూ "స్నానం చేస్తారా!" ఆప్యాయంగా అడిగింది.

వద్దని చెప్పాడు.

తన పడకగదిలోకి తీసుకెళ్తూ అతి

ఫిగార్కి స్వాగతం. "ఈరోజు నేను మీ దానను మీ కోరికలు తీర్చడానికి సిద్ధంగా ఉన్నాను!" నవ్వుతూ వినయంగా తలవంచుకొని చెప్పింది.

ఆమెనుండి వెదజల్లే ఉడుకులాంవాసన మత్తెక్కిస్తోంది. రూమంతా ఒకసారి కలియచూసాడు. అందంగా ఆకర్షణీయంగా రకరకాల సీనరీలతో ఆహ్లాదకరంగా అమర్చి ఉన్నాయి. ఓ వైపున ఓ టీపాయి, రెండు కుర్చీలు ఉన్నాయి. ఆమె మాట తీరు అభినయానికి పరవశుడయ్యాడు. అసలు పురుషులు రంభలాంటి భార్య ఇంటిలో ఉన్నా వేశ్యలపట్ల ఆకర్షితులు కావడానికి ఇదొక కారణం కావచ్చు. వీటికితోడు పురుషుడి మనస్సుదోచే ఆకర్షణలు, అందం ఆమెలో ఉన్నాయి.

నిలబడున్న ఆమెను చూస్తూ "కూర్చోండి మాధురిగారూ" అన్నాడు.

తన ఇంట్లో తనకు మర్యాద చెయ్యడం విడ్డూరంగా అనిపించినా మాట్లాడకుండా కూర్చుంది.

సాధారణంగా తన దగ్గరకొచ్చే కస్టమరు ఏవే, పోవే, లం.... లాంటి పదాలు వాడతారు కాని ఇంత మర్యాద ఇచ్చి మాట్లాడే వారు తన సర్వీసులో చూడలేదు. బహుశా ఇతడు చదువుకొన్న సంస్కారం వంతుడై ఉండొచ్చు' మనస్సులో అనుకుంది.

"మాధురిగారూ! మీరు ఎంతకాలం నుండి ఈ వృత్తిలో అంటే వ్యభిచారం చేస్తున్నారు?" ఓ విలేఖరి ఓ సినీతారను ఇంటర్వ్యూ చేస్తున్నట్టు అడిగాడు.

"ఛ!ఛ తన ప్రశ్న తనకే సిగ్గనిపించింది."

ఒకసారి అతనివైపు చూసింది.

అతనికి అచూపు ఓ పిచ్చోడ్ని చూసినట్టు అనిపించింది.

అయినా సౌమ్యంగా చెప్పింది "సుమారు ఎనిమిది సంవత్సరాలనుంచి."

"ట్రాన్స్‌ఫర్స్ ఏమైనా" ఛీ!ఛీ మళ్ళీ చచ్చు ప్రశ్న ఏ గవర్నమెంటు ఉద్యోగస్తుడ్నో అడిగినట్టు.

ఈసారి కాస్తకోపం, ఆ తరువాత అతని చిలిపి ప్రశ్నలకు మరికాస్త నవ్వువచ్చింది.

"చాలా ఊర్లు తిరిగాను. అంతేకాదు అప్పుడప్పుడు ఒక్కొక్క కష్టమరు మా మీద మోజు పడినట్టయితే తమతో దూర ప్రాంతాలకు తమతమ కోరికలు నిర్భయంగా తనివితీరా, నిర్మొహమాటంగా తీర్చుకోడానికి తీసుకెళ్తుంటారు. అంటే మీ భాషలో క్యాంప్సు కెళ్ళడం అన్నమాట."

"మరి నెలసరి ఆదాయం."

" ఓ అదా! జీతం మాటా."

"అతనివైపు పరీక్షగాచూసింది. అతని ప్రవర్తన మాట్లాడేతీరు తనకి ఏమాత్రం అర్థంకావడంలేదు. నిజం చెప్పాలంటే వింతగా ఉంది. బహుశా ఇటువంటి పరిసరాలకు ఎన్నడూ వచ్చినట్టులేదు. ఇతనిలాంటి కస్టమరును తన సర్వీసులో ఏనాడు చూడనూలేదు.

సాధారణంగా కస్టమరు రాగానే పిచ్చి

పిచ్చి చేష్టలతో వేధిస్తూ, అసహ్యంగా మాట్లాడుతూ ఆ తర్వాత తాము వచ్చిన పని ముగించుకోవడం జరుగుతూందిగాని ఇలా సావధానంగా స్నేహితులతో కబుర్లు చెబుతున్నట్టుగా ఉండే ఇటువంటి కస్టమరు తటస్థపడటం ఇదే మొదటిసారి.

అయినా తను మాత్రం అతన్ని తృప్తి పరచాలి. అడిగిన ప్రతి ప్రశ్నకు నేర్పుగా, సౌమ్యంగా జవాబుచెప్పాలి. అది తన వృత్తి ధర్మం. తన సర్వీసులో నేర్చుకున్నది అదే.

"చూడండి ముకుందంగారూ ఇంతకీ ఈ వేశ్యావాకిటికి మీరెందుకు వచ్చింది. మీ ప్రవర్తన నాకేం బోధపడటంలేదు ఆశ్చర్యంతో విసుగును కూడా కల్గిస్తున్నాయి. మా దగ్గరకు వచ్చే కస్టమరు ఎటువంటి వారైనా ఏ చచ్చు ప్రశ్నలువేసినా అతనికి ఏ విధంగాను ఇబ్బంది కలుగకుండా తృప్తి పర్చడం మా వృత్తిధర్మం."

"అడిగారు కాబట్టి చెబుతున్నాను."

మాకో యజమానురాలు ఉంటుంది. మమ్మల్ని కంట్రాక్టుమీద నెలకు ఇంతని ఒప్పందం కుదుర్చుకుంటాం. నా మటుకు నెలకు రెండు వేలు ఇచ్చి రెండుపూటలా భోజనం, కాఫీలు ఇస్తారు. దానికి ప్రతిఫలంగా యజమానురాలి ఆజ్ఞప్రకారం విటులను సుఖపెట్టాలి. ఆ కస్టమరు తాగుబోతు కావచ్చు, కురూపి కావచ్చు, మరేదైనా కావచ్చు. ఇది మా అగ్రిమెంటు.

అతను ఏదో చెప్పబోయాడు. మధ్యలోనే అందుకుంటూ పైగా ఏమైనా వస్తాయా అంటారు. అంటే లంచం అవునా! అతని వైపు చిలిపిగా చూస్తూ అ0ది.

ఆమె వైపు ఆశ్చర్యంగా చూస్తూ అవునన్నట్టు తల ఊపాడు.

"మా దగ్గరకు వచ్చే కస్టమర్సు మా సర్వీసులో తృప్తిచెంది సరదాలు తీరినట్టు భావిస్తే పదో, పరకో ఇస్తారు. అయినా అవి మాత్రం మా దగ్గర నిలబడవు. ఎందుకంటే మా దగ్గరకు వచ్చే వారిలో ఆరోగ్యవంతులతో పాటు రకరకాల రోగాలతో వచ్చిన వారు ఉంటారు. పోతూ పోతూ మాకుకూడా తమ తమ రోగాల్ని బహుమానంగా మా శరీరానికి అంటగట్టి పోతూంటారు. అలానే వాళ్ళు తీసుకెళ్ళుతుంటారు. నిజం చెప్పాలంటే మా శరీరం రోగాలకు నిలయం అన్నమాట. అందుకుగాను మమ్మల్ని మేము కాపాడుకోవడానికి కొంత డబ్బును, రోగాల్ని తగ్గించుకోడానికి ఉపయోగిస్తాం" ఈ మాట చెబుతున్నపుడు ఆమె కంఠం జీరబోవడం స్పష్టంగా కన్పించింది.

"ఇలా ఎంతకాలం జరుగుతూంది" నెమ్మదిగా అడిగాడు.

"బహుశా చచ్చేంత వరకూ".

"ఈ పరిస్థితిలో మీ బంధువులుగాని, పరిచయస్థులుగాని వచ్చారనుకో ఏం చేస్తారు?"

"ముందు ఆశ్చర్యపోతాను. తరువాత సిగ్గుపడతాను. నేను ఎంతటి నీచమైన పని చేస్తున్నానని, ఆతరువాత సర్దుబాటు చేసుకొని వాళ్ళ కోరికను తీరుస్తాను.

"అది సిగ్గు అనిపించడం లేదు".

అదే సిగ్గువారికున్నట్టయితే ఇటువంటి కొంపలకు అస్సలు రానేరారు. అయినా నేను నీతులు చెబుతూ ఇది తప్పుదారి అంటే నమ్ముతారా! ఏదో మీ పిచ్చిగాని.

ఈ మాటలు అతనికి నిజమనిపించాయి.

"అయితే మాధురిగారూ మీ దగ్గరకు వచ్చే కస్టమర్సుతో గడుపుతున్నపుడు ఎలా ఫీలవుతారు.

ఈసారి అతనివైపు తీక్షణంగా చూసింది. ఇతను దేనికొరకు వచ్చిన్నట్టు కొంపదీసి రచయిత కాదుకదా! కారణం ఏదైనా తన వృత్తిధర్మం నిర్వర్తించాలని మనస్సులో అనుకుంది.

"ఓ భగవంతుడా నాకు ఇంతటి దుర్భరజీవితం ఎందుకు ఇచ్చావు అని బాధపడుతుంటాను. కాని మా దగ్గరకు వచ్చే విటులకు మా శరీరంతో పనిగాని మా మనస్సుతో కాదుగదా! నిజానికి ఈ వృత్తి ఒక నరకంలాంటిది."

అటువంటప్పుడు ఈ వృత్తి దేనికొరకు చేస్తున్నట్టు డబ్బుకొరకా? లేక సరదాకా?

"పొరపడుతున్నారు ముకుందంగారూ! ఒకసారి ఈ వృత్తిలో దిగబడిన వారు జీవితంలో తిరిగి బయటపడలేరు. ఒకవేళ ఏ విశాలహృదయం కలవారో మా మీద దయతలచి ఈ కొంపనుండి బయటకుతీసినా మాతోపాటు అతని జీవితం నరకం అవుతుందే తప్ప పూలపాన్పు కాలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఏ వ్యక్తీ ఇందుకు సాహసించరు. ఇకపోతే చచ్చేంతకాలం మా శరీరంలో అందం, ఆకర్షణ, ఆరోగ్యం బాగున్నంతవరకూ ఈ జానెడు పొట్టను ఈ వేశ్య వృత్తిచేసి పోషించక తప్పదు బాబూ! చివరకు మాకు జన్మ ఇచ్చిన ఆ బ్రహ్మ కూడా మా తలరాతను మార్చలేడు. ఇక మా భర్మంతే" ఆ మాటలు అంటునప్పుడు కళ్ళనుండి నీళ్లు జలజలారాలాయి. గొంతు బొంగురుపోయి0ది.

"మరో విషయం బాబూ! మేము మా శరీరాన్ని అమ్ముకుంటున్నందుకు వచ్చే ఆదాయంలో ఒకవంతు రౌడీలకు, మరో వంతు పోలీసుల బెడదనుండి తప్పించుకోవడానికి లంచాలుగాను, మరో వంతు మేము నివసించే ఇంటి యజమానికి. ఇక ఉన్నదాంట్లో కొంత మా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మందులు. ఇందులో ఏది కాదన్నా మా వ్యాపారానికి ముప్పేకదా!"

ఆమె ప్రతిమాట పరిపరి విధాల ఆలోచింపజేసేవిగా ఉన్నాయి. ఆ మాటలో అన్నీ యదార్థాలే గోచరిస్తున్నాయి. ఆమె అన్నట్టు నిజంగా వ్యభిచారం అనేది నికృష్టజీవితం.

"మాధురీ మీరు నాకోమాట ఇవ్వాలి!" అభిమాన పూర్వకంగా అడిగాడు.

ఆమె అతని వైపు ఆశ్చర్యంగాను, వింతగాను చూసింది. తను అతనికి ఇవ్వవలసిన మాటేమిటో అనుకుంటూ.

"ఏంలేదు మాధురీ నన్ను మీ దగ్గరకు అప్పుడప్పుడు రానివ్వాలి."

"అంటే జస్ట్ ఓ రెగ్యులర్ కస్టమర్‌గా అన్నమాట అదేలా చూస్తూ అంది.

"ఛ!ఛ! దానికి కాదు. ఒక స్నేహితుడిలా."

"అ0టే నన్ను మీ స్నేహితురాలిగా భావిస్తున్నారా!" ఆ స్నేహం అనే మాటకు తన్మయం చెందుతూ అంది.

అవునన్నట్టు తల ఊపాడు.

చూడండి ముకుందంగారూ మా దగ్గరకొచ్చే కస్టమర్సునుండి చీదరింపులు చీత్కారాలతోపాటు ఏవేవో మాటలు వింటూ ఉంటాంగాని మమ్మల్ని ఒక ఫ్రండ్‌గా చూడటానికి ఏ విటుడూ ఇప్పటివరకూ చూడలేదు. అయినా మమ్మల్ని మీ ఫ్ర0డ్‌గా ఉండటానికి మీకేంప్రయోజనం' అడిగింది.

"నిజం మాధురీ! నేను ఓ చిన్న రచయితను. నిన్ను ఒక స్నేహితురాలిగా భావిస్తున్నాను. నరకంలాంటి ఈ వేశ్యవృత్తితో జీవిస్తున్న మిమ్మల్ని సంఘంలో విద్రోహ శక్తులు, అటు రాజకీయ నాయకులు ఏ విధంగా వాడుకుంటున్నారో వాళ్ళ ఆశయాలకు మీరు ఏ విధంగా బలైపోతున్నారో ఈ సమాజానికి తెలియపర్చాలి. తద్వారా ఏమైనా మేలు జరుగుతుందేమో అనే ఆశ. దానికి నీ సహకారం కావాలి. అందుకే నాకు మాటివ్వాలి" అంటూ చెయ్యి

సాపాడు.

అప్రయత్నంగా చేతిలో చెయ్యివేస్తూ బాబూ ఈ సంఘటన నా జీవితంలో ఓ తీపి గుర్తుగా ఉండిపోతుంది బాబూ సంతోషంగా అంది. నా వల్ల సమాజానికి ఏమాత్రం ఉపకారం కల్గినా జన్మధన్యమైనట్టే. ముకుందంలేస్తూ జేబునుండి రెండు వందలు తీసి ఆమెకు ఇవ్వబోయాడు.

ఆమె వాటిని సున్నితంగా నిరాకరిస్తూ "బాబూ! మేము వేశ్యలమేగాని మోసగాళ్ళం మాత్రంగాము . ఊరికే డబ్బు తీసుకోడానికి బిచ్చగాళ్ళం అంతకన్నా కాదు" అంది!

"చూడండి! మాధురీ నేను అలా అనుకోవడం లేదు. మీరు నాతో గడిపిన సమయం ఏ కష్టమరుకో వినియోగించినా మీకు నే నిచ్చే డబ్బు కన్నా ఎక్కువగా వచ్చేది. నాలాంటి వాళ్ళతో ఇలా సమయాన్నంతా వృధా చేసుకుంటూపోతే మీ ఖర్చులకు ఎక్కడనుండి వస్తాయి.

"లేదు బాబూ! లేదు! మిమ్మల్ని ఆ చూపుతో చూడలేక పోతున్నాను. మీరన్నట్టు మాకు ఖర్చులు ఉన్నమాట వాస్తవమే. అందుకే ఒక వంద మాత్రం తీసుకుంటాను. ప్లీజ్ నన్ను బలవంతం చెయ్యకండి!" చేతులు జోడిస్తూ అంది.

నాకో మంచి తియ్యటి అనుభూతి కల్గించినందుకు మీకు నా కృతజ్ఞతలు' అ మాట అంటున్నప్పుడు ఆమె కళ్ళంటా కన్నీళ్ళొచ్చాయి.

●

వేదగిరి రాంబాబు

"ఆరోగ్యంగురించిమాట్లాడుకుందాం"

మీ అసలైన ఆరోగ్యం గురించి, మేలైన సమాచారం వచ్చే సంచిక నుంచి ప్రారంభం.

ENRICHING SOCIETY THROUGH INDUSTRIAL PROMOTION
THE ENTREPRENEUR'S RIGHT ARM – **APIDC**

APIDC is a story of growing aspirations and surging successes. There are 500 units spread over the length and breadth of the state, the monoliths of progress, the engines of growth, that are standing proofs of APIDC's efforts.

The Schemes of Success : APIDC offers a range of schemes to Entrepreneurs.

- The Joint Sector: APIDC invests upto 26% or 50% of the Share Capital on a selective basis as the case may be.
- The Assisted Sector: APIDC invests upto 11% of the Share Capital.
- IDBI Refinance: Under the 'Refinance Scheme' of the Industrial Development Bank of India, APIDC offers long term loans upto Rs.90.00 lakhs.
- Seed Capital Assistance: APIDC operates the IDBI Seed Capital Assistance Scheme specially designed for Technocrat Entrepreneurs.

Other Schemes operated by APIDC include:

- Loan facility for Hospitals and Nursing Homes.
- Assistance for Equipment Modernisation.
- Assistance for Equipment Refinance, etc.

SERVICE ALL THE WAY

And APIDC offers service. Relentless service. Ranging from typing up Finances and Technology to Merchant Banking facilities. This is what puts APIDC in a special, class by itself.

ANDHRA PRADESH INDUSTRIAL DEVELOPMENT CORPORATION LIMITED
'PARISRAMA BHAVANAM', HYDERABAD 500 029.

APIDC FUELLING THE ENGINES OF INDUSTRIAL GROWTH